# క్రీడా ప్రాంగణాలు

# దేశానికే ఆదర్శం



- గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం
- ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం
- తెలంగాణ నుంచి అత్యధిక క్రీడాకారులు ఒలంపిక్ క్రీడలలో ఆడేలా తీర్చిదిద్దడమే ధ్యేయం...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అశ్వాపురంలో కెసిఆర్ క్రీడా సామాగ్రి కిట్లను పంపిణీ

**శామ్, అక్టోబర్05(కెరటం ప్రతినిధి)**

క్రీడా ప్రాంగణాలు దేశానికే ఆదర్శమని, గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహమని, ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యమని, తెలంగాణ నుంచి అత్యధిక క్రీడాకారులు ఒలంపిక్ క్రీడలలో ఆడేలా తీర్చిదిద్దడమే ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లోని రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగాజరై మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన క్రీడా ప్రాంగణాలకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిన కెసిఆర్ క్రీడా సామాగ్రి కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా క్రీడా ప్రాంగణాలను తెలంగాణలో 25 వేల గ్రామాలలో ఏర్పాటుచేసి కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల క్రీడా మైదానాలను పూర్తి చేశామని తెలిపారు, గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కేసీఆర్ గారు క్రీడా మైదానాలను ఏర్పాటు చేశారని వివరించారు. క్రీడలతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించడమే కాకుండా ప్రతి వ్యక్తి రాష్ట్రంలో ఆరోగ్యవంతంగా జీవించాలన్నదే తమ లక్ష్యమని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక మంది క్రీడాకారులను ఒలంపిక్ క్రీడలలో పాల్గొనేలా చేయడమే తన ధ్యేయమని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ 100 కోట్ల బడ్జెట్ కేటాయించి కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్ పేరుతో యువతరానికి భారీ కానుక అందజేస్తున్నదని ఆయన అన్నారు, ఇప్పటికే రైతు బంధు రైతు బీమా కేసీఆర్ కిట్స్ 'న్యూట్రిషన్ కిట్స్'తో పాటు అనేక చారిత్రకమైన పథకాలు కోవలోకి కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్ చేరడం హర్షనీయమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా యువత భరోసా కోసం 100 కోట్లు పైగా భారీ నిధులు కేటాయించి క్రీడా సామాగ్రిని చేయలేదని ఆయన అన్నారు. సుమారు 50 వేల రూపాయల విలువగల చేసే ఒక్కొక్క కిట్టులో 23 రకాల పరికరాలు 75 టీషర్ట్‌లను స్పోర్ట్స్ కిడ్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అందజేస్తున్నామని అన్నారు. యువత అభివృద్ధి పథకాలలో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు మోడల్‌గా నిలవడం ఖాయమని అన్నారు. భారీ నగదు ప్రోత్సాహాలు సీఎం కాప్ నిర్వహణ వంటి క్రీడాభివృద్ధి చర్యలు వినూత్న పథకాల అమలుతో దేశంలో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఎంతో ముందుందని వివరించారు.





## కృష్ణ, రమ్యల మరణం

# మనసును కలచివేసింది

**అశ్వారావుపేట ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్**



**శామ్, అక్టోబర్05(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణం మాదిరావమ్మ గుడిసెంటర్‌లో జరిగిన ఎర్రం కృష్ణ, రమ్య ఆత్మహత్యాల సంఘటన తీవ్ర మనస్థాపనికి గురిచేసిందని అశ్వారావుపేట స్థానిక ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్ అన్నారు. ఎర్రం కృష్ణ, రమ్య ఆత్మహత్యాల ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఎదుర్కొని ముందుకు వెళ్లే దిశగా నేటియువత అడుగులు కదపాలని అంతే కానీ భయపడి కన్నవారికి కన్నీరు మిగిల్చే పిరికి పనుల వలన ఉపయోగం లేదని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు మనోధైర్యంతో ఎదుర్కోవాలని, సమస్యలను తల్లిదండ్రులతో పంచుకోవాలని, క్షణికావేశంలో చేసే నిర్ణయాల మూలంగా కన్నవారికి కన్నీరు మిగల్చడం తప్ప ఉపయోగం లేదని తెలిపారు. ఎర్రం కృష్ణ, రమ్య కుటుంబానికి అశ్వారావుపేట స్థానిక ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## ఏండ్ల కల నేరవేర్చిన

# ఎమ్మెల్యే వనమా

- మొర్రేడు వాగు సైడ్ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం
- ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రూ.45 కోట్లు మంజూరు
- నేడు శంకుస్థాపన చేయనున్న శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ



**శామ్, అక్టోబర్05(కెరటం ప్రతినిధి)**

ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్న మొర్రేడు వాగు సైడ్ రిటర్నింగ్ వాల్ కల అభివృద్ధికి మారుపేరుగా నిలిచే కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు సారథ్యంలో నెరవేరబితోందని, మొర్రేడు వాగు సైడ్ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రూ.45 కోట్లు మంజూరు చేయించారని, ఈ పనులకు నేడు శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారని శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి, ఎంపిటిసిల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 10 గం.లకు కొత్తగూడెం ముర్రేడు బ్రిడ్జి వద్ద ముర్రేడు వాగు ఉధృతి వలన గతంలో జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మున్ముందు ఎవరికి ఆస్తి నష్టాలు జరగకుండా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రూ.45 కోట్లు మంజూరు చేపించి ముర్రేడు బ్రిడ్జి వద్ద సైడ్ రిటర్నింగ్ వాల్ ను శాసన సభ్యులు వనమా వెంకటేశ్వర రావు శంకుస్థాపన చేయుచున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులలో ఉన్నవారు, స్థానికులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కానిస్టేబుళ్లు ఎంపికలో

# మండలం హవా..

**మండల వ్యాప్తంగా ఏడుగురు ఎంపిక...**

**బూర్గంపహాడ్,అక్టోబర్05(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో బూర్గంపాడు మండలం హవా అభ్యర్థులు హవా సాధించారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఏడుగురు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన మారుడి వెంకటేశ్వర్ రెడ్డి టీఎస్ఎస్పి కానిస్టేబుల్ గా, రిటైర్డ్ ఆర్మీ జవాన్ పేరం వెంకట్రామిరెడ్డి ఫైర్ కానిస్టేబుల్గా ఉద్యోగం సాధించారు. అదే విధంగా బూర్గంపాడుకి చెందిన బర్ల రఘు, అనుప్, అంజనాపురం గ్రామానికి చెందిన భూక్యా వినోద్ సివిల్ కానిస్టేబుల్గా, పోలవరం గ్రామానికి చెందిన



మెండి శ్వేత ఎక్సైజ్ కానిస్టేబుల్గా ఉద్యోగం సాధించారు. బూర్గం పాడుకు చెందిన పుట్టి



నర్సింహరావు 2020లో ఏఆర్ కానిస్టేబుల్గా ఉద్యోగం సాధించి కొత్తగూడెంలో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం జైల్ వార్డర్గా ఉద్యోగం సాధించాడు. మారు మూల గ్రామాలకు చెందిన యువకులు ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఆయా గ్రామాల ప్రజలు, తోటి స్నేహితులు అభినందించారు.